



శ్రీవారి దర్శనానికి మాజీ రాష్ట్రపతి


మాజీ రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న టిటిడి ఈవో

ప్రజాశక్తి- తిరుమల: భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శ్రీవారి దర్శనార్థం ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సమేతంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రోడ్డుమార్గంలో తిరుమలకు చేరుకున్నారు. టిటిడి ఈవో ధర్మారెడ్డి ఆయనకు ఘనంగా స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం దర్శన ఏర్పాట్లను చేసినట్లు ఆలయాధికారులు తెలిపారు.

ముస్తాబైన తిరుమల క్షేత్రం

- 18న పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం
- బ్రహ్మోత్సవాలకు టిటిడి భద్రతా ఏర్పాట్లు పూర్తి



ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో
శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల క్షేత్రం ముస్తాబైంది. సెప్టెంబర్ 18 సోమవారం నుంచి 26వ తేదీ వరకు నిర్వహించేందుకు టీటీడీ భద్రత ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందులో భాగంగా శ్రీవారి సేనాధిపతి విష్వక్సేన స్వామికి విశేష సమర్పణ కావిస్తారు. అనంతరం తిరుచ్చిపై రాత్రి 7గంటలకు మాడవీధుల్లో ఊరేగిస్తారు. పడమర మాడ వీధిలోని నైరుతిమూలలో ఉన్న వసంత మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్త కార్యక్రమాల మధ్య పుట్టమన్నును సేకరిస్తారు. నవపాలికలలో భద్రపరుచుకుని ఊరేగింపు పూర్తయ్యాక ఆలయ యాగశాలకు వేంచేస్తారు. అక్కడ అర్చకస్వాములు ఆగమోక్తంగా కైంకర్యాలు నిర్వహించి అంకురార్పణ (బీజవాపం) కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలు మొదలవుతాయి. సోమవారం సాయంత్రం 6.15 నుంచి 6.30 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం జరుగుతుంది. రాత్రి పెద్దశేష వాహన సేవతో బ్రహ్మోత్సవాల వాహనసేవలు ప్రారంభంకానున్నాయి.

18న ధ్వజారోహణం
సెప్టెంబర్ 18న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. సాయంత్రం 6.15 నుండి 6.30 గంటల మధ్య మీన లగ్నంలో శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. ఆ తరువాత రాత్రి 9 నుండి 11 గంటల వరకు పెద్దశేషవాహన సేవ జరుగుతుంది.



స్వామిసేవకు 52 మంది అర్చకులు
ఇకపోతే ఈ బ్రహ్మోత్సవాలకు కంకణ భట్టాచార్యులుగా గొల్లపల్లి కుటుంబానికి చెందిన రామకష్ణ దీక్షితులు వ్యవహరించనున్నారు. అంకురార్పణ నుంచి చక్రస్నానం వరకు వాహనసేవల్లో, యాగశాలలోని వైదిక కార్యక్రమాలు, ఇతర పూజల్లో ఆయన ప్రధాన పాత్ర పోషిస్తారు. ఉదయం, సాయంత్రం మడిని పాటిస్తూ నిత్యహోమాలు, ఇతర వైదిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉత్సవాలు పూర్తయ్యే వరకు పొలిమేర దాటివెళ్లరు. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలను ఆగమోక్తంగా నిర్వహిస్తామని శ్రీవారి ఆలయ ప్రధానఅర్చకులు వేణుగోపాల దీక్షితులు వెల్లడించారు. వాహనసేవలతో పాటు యాగశాల, గర్భాలయం వంటి ప్రాంతాల్లో కైంకర్యాల కోసం మొత్తం 52 మంది అర్చకులు ఉన్నారన్నారు. వీరితోపాటు వాహనసేవల్లో కొలువుదీరే ఉత్సవమూర్తులను అలంకరించేందుకు చెన్నై నుంచి ప్రత్యేకంగా మరో ఇద్దరు అలంకరణ భట్టాచార్యులు వచ్చారని తెలిపారు. లోకకల్యాణం కోసం స్వామి మాడవీధుల్లో విహరిస్తారని... అయితే వాహనసేవలపై నాణేలు విసరడం శాస్త్ర విరుద్ధమని భక్తులు అంతా ఈ విషయాన్ని గ్రహించాలని శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు సూచించారు..

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు

శాస్త్రోక్తంగా అంకురార్పణ



ప్రజాశక్తి- తిరుమల:
తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు జరుగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన శ్రీవిష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.

అంకురార్పణ క్రమం..
విత్తనాలు నాటేందుకు పాలికలు అనే మట్టి కుండలను వినియోగిస్తారు. యాగశాలలో ఈ మొత్తం కార్యక్రమం నిర్వహిస్తారు. అత్రి అనే మహర్షి తన 'సమూర్తార్చన అధికరణ' అనే గ్రంథంలో అంకురార్పణ క్రమాన్ని రచించాడు. అంకురార్పణ జరిగే రోజు మధ్యాహ్నం వేళ విత్తనాలను కొత్త పాత్రలో నీటిలో నానబెడతారు. అంకురార్పణ నిర్వహించే ప్రదేశాన్ని ఆవు పేడతో అలంకరిస్తారు. ఇక్కడ బ్రహ్మపీఠాన్ని ఏర్పాటుచేస్తారు. ఆ తరువాత మంట ద్వారా బ్రహ్మ, గరుడ, శేష, సుదర్శన, వక్రతుండ, సోమ, శంత, ఇంద్ర, ఇసాన, జయ అనే దేవతలను ఆహ్వానిస్తారు. ఆ తరువాత భూమాతను ప్రార్థిస్తూ పాలికలను మట్టితో నింపుతారు. చంద్రుడిని ప్రార్థిస్తూ అందులో విత్తనాలు చల్లి నీరు పోస్తారు. ఈపాలికలకు నూతన వస్త్రాన్ని అలంకరించి పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం సోమరాజ మంత్రం, వరుణ మంత్రం, విష్ణుసూక్తం పఠిస్తారు. ప్రతిరోజూ ఈ పాలికల్లో కొద్దిగా నీరు పోస్తారు. ఈకార్యక్రమం వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ సాగుతుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈఓ వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో ఎంపి సమీక్ష



తిరుపతి టౌన్: తిరుమల సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి వివిధ శాఖల అధికారులతో తిరుపతిలోని తన కార్యాలయంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో భాగంగా బ్రహ్మోత్సవాలకు రోజుకు సుమారు లక్ష నుంచి రెండు లక్షల మంది విచ్చేసే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులని కోరారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని వారికి సూచించారు. సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తీసుకొన్నటువంటి చర్యలు, ఏర్పాట్లపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ వారు 1400 సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చామని గరుడ సేవ నిమిత్తం భక్తుల రద్దీ దష్ట్యా 2600 సర్వీసులు అందుబాటులో తీసుకువస్తున్నామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి 64 ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులో తెచ్చామని వివిధ దశలలో బస్సుల సామర్థ్య పరీక్షలు నిర్వహించామన్నారు. బాలాజీ బస్సు స్టాండ్ నుంచి టౌన్‌సర్వీస్ నిమిత్తం సుమారు 70 సర్వీసులతోపాటు భక్తుల సౌకర్యార్థం మరిన్ని బుకింగ్ కౌంటర్లు అందుబాటులో తెచ్చామని గరుడసేవ నిమిత్తం ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు బ్లాకింగ్ పాయింట్ దగ్గర నుంచే బస్సు సర్వీసులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు విన్నవించారు. అదే విధంగా ప్రస్తుతం ఒక రోజుకు తిరుపతి రైల్వేస్టేషన్‌కు వచ్చే 72 నుంచి 75 రైళ్లు కాకుండా అదనంగా 2 నుంచి 3 రైలు సర్వీసులతో పాటుగా అదనపు బోగీలను జోడిస్తున్నామని ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా రైల్వేస్టేషన్‌లో ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. అలాగే విమానాశ్రయ అధికారులు మాట్లాడుతూ విమానాశ్రయం ద్వారా ప్రయాణించే ప్రయాణికులకు అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పర్యాటకశాఖ వారు మాట్లాడుతూ టూరిజంశాఖ ద్వారా విచ్చేసే భక్తులకు వసతి సౌకర్యం కోసం అదనపు వసతి గహాలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ ఏర్పాట్లపై సంతప్తి వ్యక్తం చేసిన ఎంపీ గురుమూర్తి ఈ బ్రహ్మోత్సవాలకు చాలా విశిష్టత ఉందని, అందరూ విచ్చేసి శ్రీవేంకటేశ్వరుని కపాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఎంపీ గురుమూర్తి ఆహ్వానం పలికారు. ఈసమీక్షలో విమానాశ్రయ, రైల్వే, ఆర్టీసీ, పర్యాటక శాఖ అధికారులు, హోటల్ ఇండస్ట్రీ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీనివాస సేతు ప్రతిష్టాత్మక ప్రాజెక్టు

నగర కమిషనర్ హరిత


శ్రీనివాస సేతు పనులు పరిశీలిస్తున్న కమిషనర్ హరిత

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తిరుపతి నగరానికే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అయిన శ్రీనివాస సేతును ఈనెల 18వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం ఎంతో సంతోషదాయకమని తిరుపతి నగరపాలక కమిషనర్ హరిత అన్నారు. ఆదివారం ఉదయం ప్రారంభానికి సిద్ధమవుతున్న శ్రీనివాససేతు ప్రాజెక్టు పనులను నగరపాలక కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ దాదాపు రూ.650 కోట్లతో 6 కి.మీ నిర్మాణం తిరుపతి స్మార్ట్‌సిటీ కార్పొరేషన్, టిటిడి సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. శ్రీనివాససేతు తిరుపతి, తిరుమల యాత్రికులకు, నగర ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు

'కళాయజ్ఞ - జీవన రేఖలు' ప్రస్తుత తరానికి అవసరమైన

సృజనాత్మక టానిక్



మాట్లాడుతున్న రమేష్‌నాథ్

ప్రజాశక్తి- తిరుపతి మంగళం): తిరుపతి నగరంలో కళని, కళా సంస్కృతిని పెంపొందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో శ్రీ కళాక్షేత్ర తిరుపతి బాలోత్సవం ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాయజ్ఞ – జీవన రేఖలు మోనోక్రోమాటిక్ పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ని ఆదివారం ఉదయం ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీచ్ ఫౌండేషన్ చైర్మన్ రమేషనాథ్ రింగుట్ల లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కళాకారులు అజరామరమని కళ శాశ్వతమని... కళాకారుల కషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా హాజరైన ప్రముఖ చిత్రకారులు శేషబ్రహ్మం మాట్లాడుతూ కళాకారులకు మంచి ప్రాక్టీస్‌గా ఉంటుందని తద్వారా వారు చక్కని చిత్రాలు గీయటానికి దోహదపడుతుందని లక్ష్యంతో 21 రోజులపాటు రోజుకి ఒక కాన్సెప్ట్‌తో కళాయజ్ఞ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. అనంతరం ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ అనుమకొండ మాట్లాడుతూ తిరుపతి నగరం, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన స్పందన అమోఘమని గతంలో విజయవాడ, వైజాగ్ నగరాలలో నిర్వహించిన దానికంటే మూడు రెట్లు స్పందన రావటం ముందు తరాల వారి కళాభివద్ధికి దోహదపడుతుందని అన్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటేశ్వర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కాంత్ చౌదరి శనివారం కళాయజ్ఞ ఆర్ట్ కాంటెస్ట్‌లో పాల్గొన్న చిన్నారులను వారిని ప్రోత్సహిస్తూ తీసుకువచ్చిన వారి తల్లిదండ్రుల కషిని ఆయన అభినందించారు. అలాగే కళాయజ్ఞ – జీవన రేఖలు మోనోక్రోమాటిక్ పెయింటింగ్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న చిత్రకారుల కళానైపుణ్యాన్ని ఆయన కొనియాడారు. అనంతరం ఆర్ట్ కాంటెస్ట్‌లో పాల్గొన్న చిన్నారులందరికీ ప్రసంశా పత్రాలు, గెలుపొందిన విజేతలకు ప్రసంశా పత్రాలు, ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు శేషబ్రహ్మం, పి.నాగార్జున, టి.దామోదరం, ఎన్.నారాయణ, ఎస్.రెడ్డప్ప, గురునాథం, ముకేష్, జి.మురళి, సుజాత, మునిలక్ష్మి, తహస్సున్నిసా, ఓవి.రమణ, గిన్నె సాగర్, ఆనంద్, విజయవాడ ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ టీం మెంబెర్స్ గిరిధర్ అరసవల్లి, స్ఫూర్తి శ్రీనివాస్, ఎస్‌పి మల్లిక్ పాల్గొన్నారు.

టిటిడి అటవీ కార్మికులకు సిఎం న్యాయం చేయాలి : కందారపు మురళి

1052 రోజులుగా రిలే దీక్షలు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కందారపు మురళి

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం):
తిరుమల తిరుపతి దేవస్థానం అటవీ విభాగంలో గత 30 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని ప్రతిపక్ష నేత హోదాలో నాడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు అటవీ కార్మికులకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కందారపు మురళి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి హామీ అమలుకై అటవీ కార్మికులు ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్నారని, నేటికి 1052 రోజులు తమ న్యాయమైన కోరిక సాధన కోసం రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేస్తారని చూసిన ప్రతిసారి నిరాశే మిగులుతోందన్నారు.
2019లో టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న వైవి.సుబ్బారెడ్డి అటవీ కార్మికులందరికీ టైంస్కేల్ అమలు చేయాలని బోర్డులో తీర్మానం చేశారన్నారు. ఆ తీర్మానం అమలు ఇప్పటిదాకా జరగలేదన్నారు. యవ్వన కాలమంతా అటవీ విభాగంలో విధులు నిర్వహించి వయసు ఉడుగుతున్న కాలంలో అయినా తమ కోరిక తీరుతుందన్న అటవీ కార్మికుల కలను సీఎం జగన్ మోహన్‌రెడ్డి మానవతా దక్పథంతో అర్థం చేసుకొని న్యాయం చేయాలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తిరుపతి పర్యటనకు వచ్చినప్పుడల్లా ఆయనను కలిసి కార్మికులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా సీఎం హామీ అమలు చేస్తారని అటవీ కార్మికులు ఎదురుచూస్తూనే ఉన్నారన్నారు. శ్రీవారి భక్తులపై చిరుత దాడి చేసిన క్రమంలో భక్తుల భద్రతకై అరణ్యంలో విధులు నిర్వహించేది, అడవుల్లో కార్చిచ్చులు ఏర్పడితే కొండలపైకి ఎక్కుతూ అత్యంత సాహసంగా విధులు నిర్వహించేది, ఎర్ర చందనం స్మగ్లర్లతో ఎదురయ్యే ఇబ్బందులను తట్టుకొని అడవులలో విధులు నిర్వహిస్తున్న అటవీ కార్మికుల సమస్యపై సీఎం ఇచ్చిన హామీ, బోర్డు తీర్మానాన్ని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 1052 రోజులుగా న్యాయమైన సమస్య పరిష్కారం కోసం సుదీర్ఘకాలం చేసిన పోరాటంగా టిటిడి అటవీ కార్మికుల రిలేదీక్షలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. పర్మినెంట్, టైంస్కేల్ అమలు చేస్తారని ఎదురు చూస్తూనే విధి నిర్వహణలో కొందరు, ఆరోగ్యం దెబ్బతిని మరికొందరు కార్మికులు తనువు చాలించారన్నారు.
టిటిడి అటవీ విభాగంలో పని చేసేవారు తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల పరిధిలో ఉండే వారేనని, కానీ ఏనాడు ఈ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు వీరి సమస్య పట్ల స్పందించిన దాఖలాలు లేవన్నారు. తిరుపతి శాసనసభ్యులుగా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న తరుణంలో అటవీ కార్మికుల సమస్యలను పట్టించుకోవాలని అన్నారు. అటవీ కార్మికుల సమస్య పరిష్కారమే మొదటి ప్రాధాన్యతగా తీసుకుంటానని ఈవోగా బాధ్యతలు చేపట్టిన ధర్మారెడ్డి చెప్పారని, ఏడాది కాలంగా పట్టించుకోవడం లేదన్నారు. బోర్డు తీర్మానాన్ని అమలు చెయ్యరని ... కోర్టు ఉత్తర్వును గౌరవించడం లేదని అటవీ కార్మికుల పట్ల టీటీడీ వ్యవహార శైలి అభ్యంతరకరంగా ఉందన్నారు. జూనియర్లని పర్మినెంట్ చేసి సీనియర్లను గాలికి వదిలేయడం అన్యాయం అన్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ఇప్పటికైనా ముఖ్యమంత్రి అటవీ కార్మికుల సమస్యలు పట్టించుకుని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో టీటీడీ అటవీ కార్మికుల సంఘం అధ్యక్షులు కె.సురేష్, కార్యదర్శి, బి.ఈశ్వరరెడ్డి, కోశాధికారి పి. సురేంద్ర, సభ్యులు పురుషోత్తం, శ్రీనివాసులు, కష్ణయ్య, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సిఎం పర్యటన ఏర్పాట్లు

అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయండి : కలెక్టర్


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట రమణారెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 18,19 తేదీన తిరుపతి, తిరుమలలో పర్యటించనున్నారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు –2023 సందర్భంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించి తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం తిరుపతిలో పలు అభివద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణరెడ్డి ఆదివారం సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించి దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శ్రీనివాస సేతు, గంగమ్మ తల్లి గుడి వద్ద వివిధ శాఖల భద్రతా ఏర్పాట్లను నగరపాలక కమిషనర్ హరితతో కలిసి కలెక్టర్ పరిశీలించి అధికారులు చేపట్టాల్సిన విధులపై పలు సూచనలు చేశారు. శ్రీనివాససేతు ప్రారంభోత్సవం, ఎస్‌వి ఆర్ట్స్ కళాశాల నూతన హాస్టల్ భవనాల ప్రారంభ శిలాఫలకం ఆవిష్కరణ, టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమాలకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో స్టేజీ ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. అలాగే ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, లైవ్ ఏర్పాట్లు, విద్యుత్ నిరంతరాయంగా ఉండాలని, తగినన్ని జనరేటర్ల ఏర్పాటు చేయాలని, బ్యారికేడింగ్ సరిపడా ఏర్పాటు చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎలాంటి చిన్న పొరపాటుకు తావివ్వకుండా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎస్ఈ, ఏపీ ఎస్పిడిసిఎల్ కష్ణారెడ్డి, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, మునిసిపల్ ఇంజినీరింగ్ అధికారులు, గంగమ్మ గుడి ఛైర్మన్ గోపి యాదవ్, టెంపుల్ ఈఓ ముని కష్ణయ్య, సెట్విన్ సీఈఓ మురళి కష్ణ పాల్గొన్నారు.

ప్రతి యాత్రికుడికీ రవాణా సౌకర్యం కల్పిస్తాం

- బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు
- జిల్లా ప్రజారవాణా అధికారి చెంగల్‌రెడ్డి

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి- తిరుపతి సిటీ:
శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతి, తిరుమలకు వచ్చే ప్రతి యాత్రికుడికి రవాణాసౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నామని, తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండిటికి అవసరమయ్యే రీతిలో రవాణా సౌకర్యాలు సిద్ధం చేశామని తిరుపతి జిల్లా ప్రజారవాణా అధికారి తిమ్మిరెడ్డి చెంగల్‌రెడ్డి తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తనని కలిసిన 'ప్రజాశక్తి'తో ఆయన పలు విషయాలు వివరించారు. అవి ఆయన మాటల్లోనే...

ప్రజాశక్తి: గత ఏడాది బ్రహ్మోత్సవాలకు ఎన్ని బస్సులు వినియోగించారు?

డిటిపిఓ: 2022 సంవత్సరం శ్రీవారి బ్రహ్మోత్సవాలకు 354 బస్సుల ద్వారా 4751 ట్రిప్పులు నడిపి యాత్రికులకు రవాణా సౌకర్యం కల్పించాం.

ప్రజాశక్తి: గత ఏడాది గరుడసేవకు ఎంత మంది జనానికి రవాణా కల్పించారు?

డిటిపిఓ: గత ఏడాది ఒక గరుడసేవ రోజే లక్షా 70వేల మందిని తిరుమలకు చేరవేశాము. 24 గంటల పాటు ఘాట్‌రోడ్డులో బస్సులను నడపాము.

ప్రజాశక్తి: ఈ ఏడాది ఎన్ని బస్సులు పెట్టారు?

డిటిపిఓ: ఈ ఏడాది సాలకట్ల, నవారాత్రి బ్రహ్మోత్సవాలు రెండు ఉండడంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాము. 450 బస్సులను ఏర్పాటు చేశాం. ఒక గరుడసేవ రోజు మాత్రమే ప్రతి నిమిషానికి రెండు బస్సుల చెప్పన 2728 ట్రిప్పులు నడపేందుకు ఏర్పాట్లు సిద్దం చేశాం.

ప్రజాశక్తి: బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి చర్యలు చేపట్టారు?

డిటిపిఓ: బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ ఏడాది ట్రాకింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. దీని ద్వారా ఏ బస్సు ఎక్కడుంది. ఒకే చోట ఎంత సమయం నిలిచింది తదితర వివరాలు ఎప్పటికప్పుడు తెలిసేలా చర్యలు తీసుకున్నాం. ఒక బస్సు ఒకేచోట 20 నిమిషాలు అగితే బ్లూమార్కు, అంతకు మించి ఆగితే రెడ్ మార్కు సిగ్నల్ ద్వారా పరిసరాల్లోని పర్యవేక్షణ అధికారులు పసిగట్టి వెనువెంటనే ఆ డ్రైవరును సంప్రదించేలా చర్యలు తీసుకున్నాం. గరుడ సేవ రోజు ప్రతి బస్సుకు ఒక కండక్టరు, డ్రైవరును ఏర్పాటు చేస్తున్నాం. దీని ద్వారా భక్తులకు టికెట్ల కోసం వేచి ఉండే అవసరం లేదు. తిరుమల ఘాట్ రోడ్డులోని రెండు పర్యవేక్షణ వాహనాలు నిత్యం తిరుగుతూనే ఉంటాయి. ఇందులో నలుగురు మెకానికల్ ఉంటారు. ఎక్కడ ఏ బస్సుకైన చిన్న సమస్య వచ్చిన వెంటనే అప్రమత్తం అయ్యి, దీన్ని రెడీ చేస్తారు. బయట ప్రాంతాల నుంచి 206 మంది డ్రైవర్లను, 110 మంది కండక్టర్లను రప్పించాము. రెండు బ్రహ్మోత్సవాల్లో కలిపి తిరుపతి–తిరుమల మధ్య 1356 మంది డ్రైవర్లు విధులు నిర్వహించనున్నారు. తిరుపతి జిల్లాకు కేటాయించిన అన్ని ఎలక్ట్రికల్ బస్సులు బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో బయట ప్రాంతాలకు వెళ్లకుండా కేవలం తిరుమలకు మాత్రమే వెళ్లేలా ఆదేశాలు ఇచ్చాం.

ప్రజాశక్తి: డ్రైవర్ల విశ్రాంతి సమస్య ఎలా పరిష్కరిస్తారు?

డిటిపిఓ: ప్రతి డ్రైవరు కేవలం 8గంటల మాత్రమే విధులు నిర్వహిస్తారు. రోజుకు ఒక బస్సుకు మూడు షిఫ్ట్‌లకు ముగ్గురు డ్రైవర్లను కేటాయించాం. గతంలో రోజుకు ఆరు ట్రిప్పులు తిరిగేవి, ఈ ఏడాది ఏడో ట్రిప్పులు తిరిగేలా చర్యలు తీసుకున్నాం. ఘాట్‌రోడ్డుల్లో ఖచ్చితంగా సమయపాలనను పాటించాలి. తిరుమల, తిరుపతి చెక్‌పోస్టుల వద్ద ఖచ్చితంగా బస్సు సమయాన్ని నమోది చేసి, నిర్ణయిత సమయానికి బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను అరికట్టేలా చర్యలు చేపట్టాం.

ప్రజాశక్తి: బ్రహ్మోత్సవాల్లో బయట ప్రాంతాలకు సర్వీసులు ఏర్పాటు చేశారా?

డిటిపిఓ: బ్రహ్మోత్సవాల సందర్భంగా బయట డిపోల నుంచి కూడా అవసరమైన మేరకు బస్సులను సమకూర్చాం. దీని ద్వారా చెన్నయ్‌కు 30 బస్సులు, తిరుత్తణి, కంచికి 50, తిరున్నామలైకి 10, వేలూరుకు 40, కృష్ణగిరికి 15, సర్వీసులను కేటాయించాం. తిరుమల నుంచి ఆయా ప్రాంతాలకు ప్రయాణికులు నేరుగా వెళ్లవచ్చు.

ప్రజాశక్తి: బ్రహ్మోత్సవాల్లో సిబ్బంది కొరత ఉందా?

డిటిపిఓ: అలాంటిది ఏమి లేదు. అదనంగా ఇప్పుడున్న సెక్యూరిటీ సిబ్బందికి తోడుగా 165 మందిని కేటాయించాం. బస్సులు క్లీనింగ్ చేసేందుకు గ్యారేజీలో అదనంగా 10 మందిని పెట్టాం. బయట ప్రాంతాల నుంచి డ్రైవర్లను, కండక్టర్లను కూడా ఇప్పటికే పిలిపించాం. టిన్ మిషన్స్ కూడా బయట డిపోల నుంచి అదనంగా తెప్పించాం. ఏడుకొండల బస్సు స్టాండు, శ్రీహరి, అలిపిరి బాలాజీ లింకు బస్టాండు, లీలామహల్, కపిలతీర్థం, విష్ణు నివాసం, శ్రీనివాసం, రైల్వేస్టేషన్ పాయింట్ల వద్ద ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లు నియమించాం. వారి పర్యవేక్షణలో సిబ్బంది ఎప్పటికప్పుడు యాత్రికులకు సహాయపడుతూనే ఉంటారు.

ప్రజాశక్తి: డబుల్ డక్కర్ బస్సును ఎప్పటి నుంచి నడుపుతారు?

డిటిపిఓ: తిరుపతిలో నూతనంగా ప్రారంభించిన డబుల్ డక్కర్ బస్సు ఆర్‌టిసిది కాదు. తిరుపతి కార్పొరేషన్ అధికారులు కొనుగోలు చేశారు. దాన్ని తిరుపతి డిపోకు అప్పగిస్తామని మా దృష్టికి తీసుకొచ్చారు. బస్సుకు సంబంధించిన పూర్తి వివరాలు. దాని నిర్వాహణ తదితర వాటిపై పూర్తి సమాచారాం అందజేస్తే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి, వాటి సూచనల మేరకు దాన్ని వినియోగిస్తాం, అప్రతిపాదనలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి డబుల్ డక్కర్ బస్సు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ వారి ఆధీనంలోనే ఉంది.

ప్రజాశక్తి: సిబ్బందికి మీరిచ్చే సూచన?

డిటిపిఓ: తిరుమల శ్రీవారిపై భక్తిభావంతో సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. వారితో మర్యాదగా మెలుగుతూ, వారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలి. భక్తుల భద్రత, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రజారవాణా సంస్థపై ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒకరు వ్యవహరించాలి. యాత్రికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించి, వారి మన్నలను పొందుదాం.

విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేయండి : టిటిడి డీఈఓ



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన పాలక మండలి సభ్యులుగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేయాలని టిటిడి డిఈఓ డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి సూచించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డిగ్రీ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ఎస్వియూ నూతన పాలకమండలి సభ్యులకు సన్మానంను ఆదివారం ఎస్వీయూ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వర్సిటీలో అనేక ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు తమ సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తున్నప్పుడు సమన్వయం చేసుకుంటూ పాలకమండలి సభ్యులు వర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. డాక్టర్ తమటం రామచంద్రారెడ్డి, టి నరసింహులు మాట్లాడుతూ విద్యారంగంలో వినూత్న మార్పులు సూచించడంలో పాలకమండలి ఎల్లప్పుడూ ముందుండాలన్నారు. ఉన్నత విద్యను యూనివర్సిటీ పరిధిలో నూతన కోర్సులు ప్రవేశానికి, ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన పాలకమండలి సభ్యులు ఆచార్య పద్మనాభం, డాక్టర్ మొహిద్దీన్ భాష, ఆచార్య భూమన సుగుణ రెడ్డి, ఆచార్య కోలా మంజుల, డాక్టర్ సంధ్యారాణిలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో దుశ్శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ ఆర్ చంద్రశేఖర్, డాక్టర్ పి సృజన, కే నరసింహ వర్మ, సుధాకర్ రెడ్డి, రాజశేఖర్ వీరయ్య, విజయలు రెడ్డి, వేణుగోపాల్, అరుణ, మురళి, స్వాతి, శంకర్ రెడ్డి, హరిబాబు, విద్యా పరిరక్షణ సమితి అధ్యక్షులు వేడియం భాస్కర్, ఇతర అధ్యాపకులు, పాల్గొన్నారు.

వైసిపిలో ఆగని విభేదాలు

- ప్రజల మధ్య ఎమ్మెల్యే - ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు కొందరు దూరం- తలలు పట్టుకుంటున్న ముఖ్య నేతలు

ప్రజాశక్తి - పిచ్చాటూరు:తిరుపతి జిల్లా సత్య వేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలంలో వైసిపి నేతలు తమ దారి రహదారి అంటూ పయనిస్తున్న గ్రూప్ రాజకీయాలు వేడెక్కిస్తున్నాయి. తిరుపతి జిల్లా సత్య వేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రతిరోజు ప్రభుత్వ కార్యక్రమం , పార్టీ కార్యక్రమంలో అంటూ ప్రజల మధ్యలో తిరుగుతున్నా వైసీపీలో పదవులు పొందిన కొంతమంది ముఖ్య నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వైసిపి కార్యకర్తలను అయోమయంలో పడేస్తున్నారు. ప్రజల కోసం ఎమ్మెల్యే కష్టపడుతున్నా మండల స్థాయిలో నాయకులు మాదారి రహదారి అంటూ గడప గడప కార్యక్రమంలో, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ కార్యకర్తలకు, క్యాడర్లకు తలనొప్పిగా మారుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసిపి జిల్లా నాయకులకు డిప్యూటీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నా సరి చేయలేక కొందరు వైసిపి నాయకులు తలనొప్పిగా మారుతున్నారని ఆ పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అయోమయంలో ఉన్న పార్టీ కార్యకర్తలు నుంచి సర్పంచులు, ఎంపిటీసీలు , ఎంపిపీలు, జడ్పీటీసీలు, మండల కన్వీనర్లు అందరూ కలిసి పనిచేసే విధంగా జిల్లా ముఖ్య నాయకులు స్పందించకపోతే వచ్చే ఎన్నికల్లో టిడిపికి అవకాశం ఇచ్చే అవకాశం ఉంటుందని వైసిపి కార్యకర్తలు, నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వికలాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దివ్యాంగులకు దాత గుర్రం విజయ్ బాబు సాయంతో ఆదివారం కూరగాయలు, గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజన్ స్కూల్ అధినేత బాలకృష్ణం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా జెవివి ఆధ్వర్యంలో ప్రతి నెల గర్భవతులకు భోజనం పంపిణీ చేస్తూ గత నెల నుండి వికలాంగులకు కూర గాయలు, గుడ్లు పంపిణీ చేస్తున్నారన్నారు. పంపిణీ చేసిన జెవివి సభ్యు లందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని తెలిపారు. జెవివి ద్వారా భవిష్యత్ లో జరిగే కార్యక్రమాలకు తమ వంతు సహాయం ఉంటుందని తెలిపారు. అనంతరం దాత గుర్రం విజయ్ బాబుని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, విజయ్ బాబు, రామమోహన్, పురుషోత్తమ రావు, కటకం శ్రీను, రాధయ్య, సుబ్రహ్మణ్యం, కిరణ్, ప్రసాద్, ఇబ్రహీం, రాజేష్, సుధీర్, ఇక్బాల్, లేఖన పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : సిఐ



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో, రూరల్ మండలంలో వినాయక మండపాలు ఏర్పాటుకు తప్పని సరిగా పోలీసు అనుమతి తీసుకోవాలని పుత్తూరు సిఐ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు వినాయక మండపాలు ఏర్పాటుకు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని కమిటీ సభ్యులు ఎవ్వరైనా, కమిటీ వివరాలు పుత్తూరు పోలీసు స్టేషన్ లో అందించ వలెను. పబ్లిక్ ప్రదేశంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలనుకునే వారు పుత్తూరు మున్సిపల్ కమిషనర్, గ్రామ పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విగ్రహం, తదితర వివరాలు తప్పని సరిగా పోలీసు స్టేషన్ లో తెలపాలన్నారు. డిజె సౌండ్ సిస్టమ్ , డాన్స్ ప్రోగ్రాం కు అనుమతి తప్పని సరిగా తీసుకో వాలన్నారు.

టిడిపి నాయకుల నిరాహార దీక్ష

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలంలో మాజీ మండల టిడిపి క్లస్టర్ ది ఇలంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హేమలత, సత్యవేడు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్, ఎన్ వి దిలీప్ నాయుడు, అంజయ్య నిక్బార్ దీవెల టిడిపి ఉపాధ్యక్షులు మాధవ్ నాయుడు, నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర నాయుడు వాసు, పద్దు రాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు : బుచ్చినాయుడు కండ్రిగ మండల టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో బుచ్చినాయుడు కండ్రిగ యువకులు, పెద్ద పాలి వేడు యువకులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు గల్లా రాజశేఖర్, బాలాజీ నాయు డు, ముని బాబు, దీపక్, దినేష్, మస్తాన్, ప్రవీణ్, రాజేష్, మనోజ్, ఉదయ్ మహిళా నాయకురాలు ఉషారాణి, రాధాకృష్ణ, సుబ్బారావు ముని రాజా, మన్మధరావు, రవి నాయుడు, బాబు నాయుడు మొదలగు వారు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన గా హై స్కూల్ నుంచి మెయిన్ రోడ్డు వరకు నిరసన తెలిపారు.

పుత్తూరు టౌన్ : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ స్థానిక కార్వేటి నగరం రోడ్డు సమీపంలో టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆ పార్టీ నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్కు జనసేన నాయకులు గోపి రాయల్, కృష్ణయ్య. కలిసి తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గాలి జీవ రత్నం నాయుడు, రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్. ధనపాల్, చిత్తూరు పార్లమెంటు బిసి అధ్యక్షులు షణ్ముగం రెడ్డి. చిత్తూరు పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చెంచయ్య, గాలి గోపీనాథ్, రూరల్ మండలం మాజీ అధ్యక్షుడు కరుణ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్. బి సి ఆర్ యుగంధర్. కరుణాకరన్. మాజీ వైస్ చైర్మన్ ఎ ఆనంద్, ఈశ్వర్ యాదవ్. ఎస్ఎస్ఎల్ నాయకులు. వేలు, సుబ్రహ్మణ్యం, వై గంగాధరం, సర్పంచి బొబ్బిలి వెంకటేష్, ధనుంజయులు నాయుడు, మహిళా నాయకులు. నాగరత్నం, హేమావతి, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు .

బాలాయపల్లి : రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలని మండలంలోని షణ్ముఖ పూజలు సుబ్రమణ్య స్వామి దేవాలయంలో టిడిపి నాయకులు ఆదివారం పూజలు నిర్వహించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, పార్టీ సీనియర్ నాయకుడు రాయి సత్యం నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్యాండిల్ తో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు కూరపాటి రామచంద్ర నాయుడు, టిడిపి నాయకులు కూను శ్రీహరి, దాసరి రాజగోపాల్ నాయుడు, ప్రభాకర్ నాయుడు తాళ్లూరు ప్రసాద్ చౌదరి, గాజులపల్లి.కోటి జడపల్లి కోటేశ్వర రావు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: శ్రీ మారుతి హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో లయన్స్క్లబ్ అఫ్ తిరుపతి సెవెన్హిల్స్ ప్రకాశం పార్క్ వాకర్ అసోసియేషన్ సహకారంతో గుండె సమస్యలపై డాక్టర్ పి చంద్రశేఖర్ రెడ్డి, డిఎం కార్డియాలజీ పర్యవేక్షణలో ఉచిత అవగాహన సదస్సు, సూచనలు ఉచిత వైద్యశిబిరం నిర్వహించి షుగరు, బిపి పరీక్షలు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ మారుతి హాస్పిటల్లో కార్డియాలజీ డిపార్ట్మెంట్కు సంబంధించి ఆధునిక పరికరాలు కూడిన కాథ్లాబ్, ఐసియు సౌకర్యం వుందని తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతి కష్ణ మాట్లాడుతూ ప్రజల్లో ప్రజలకు అవగాహన కల్పించడానికి మారుతి హాస్పిటల్ ద్వారా ఉచిత బేసిక్ లైఫ్ సపోర్ట్ ట్రైనింగ్ ను నిర్వహిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని చెప్పారు. లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ మానవుని శరీరంలో ముఖ్యమైంది గుండె అని దానిని పదిలంగా ఉంచుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి ప్రతినిత్యం క్రమం తప్పకుండా చేయాలలి సూచించారు. కార్యక్రమంలో మారుతీ హాస్పిటల్స్ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, హాస్పిటల్ మేనేజర్ జాన్ చౌదరి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్, కార్యదర్శి జగన్నాథం, మునిసిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్రెడ్డి, కార్యదర్శి గోపినాథ్, బెల్లంకొండ సురేష్, సుబ్బయ్య, వెంకటముని, పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్

ప్రజాశక్తి -తిరుచానూరు: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి టీటీడీ జేఈవో వీర బ్రహ్మం, విజిఓ నందకిషోర్, ఏవీఎస్ఓ శైలేంద్రబాబు, ఏఈఓ రమేష్, సూపర్డెంట్ శేషగిరి, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమ సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం అమ్మవారి ఆశీర్వాదం మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాచనం చేసి అమ్మవారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈవో వీరబ్రహ్మం,విజిఓ నందకిషోర్, ఏవీఎస్ శైలేంద్రబాబు, ఏఈఓ రమేష్, సూపర్డెంట్ శేషగిరి, ఆగమ సలహాదారు శ్రీనివాస్చార్యులు, విఐ రామ్మోహన్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, అశోక్, గణేష్, సూభాస్కర్ ఆలయ అర్చకులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి

జిల్లా స్థాయి మహాజనసభలో అల్లం సురేష్ బాబు



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: రాష్ట్ర ప్రభుత్వ శాఖల పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని అందుకుగాను ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు జిల్లాలోని అన్ని శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ ఐక్యంగా ముందుకు సాగి సమస్యలపై నినదించాలని ఏపీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు సూచించారు. ఆదివారం తిరుపతి నగరంలోని ఈఎస్ఐ హాస్పిటల్ ప్రాంగణంలో జిల్లాస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాజన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏపీజేఏసీ అమరావతి తిరుపతి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణతోపాటు ఏపీ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్బాబు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కింద స్థాయిలో అతి తక్కువ వేతనానికి సమయపాలన లేకుండా కూడా పనిచేస్తున్నారని తెలిపారు. ఉద్యోగులు సమస్యలను పక్కన పెడితే ముందు సంఘాన్ని బలోపేతం చేసుకుని తర్వాత సమస్యలపై నినదించాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సూచించారు. జిల్లాస్థాయిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ ఐక్యంగా ఉండి రాష్ట్రస్థాయిలో జేఏసీని బలోపేతం చేసుకుని రాష్ట్ర సంఘం ద్వారా సమస్యలపై ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా ముందుకు సాగాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సూచించారు. అక్టోబర్ నెలలో రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాజన సభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఏపీ జేఏసీ అమరావతి తిరుపతి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జేఏసీ రాష్ట్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పద్మజారెడ్డి, రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ రామాంజులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కమిటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్, నెల్లూరు జిల్లా కార్యదర్శి ఆనంద్ పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా శాఖ నూతన కమిటీ ఎన్నిక

ఏపీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ తిరుపతి జిల్లా శాఖకు ఆదివారం నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. కమిటీలో జిల్లా చైర్మన్గా ఎన్.ఉదయ్ కుమార్, అసోసియేట్ చైర్మన్గా ఆర్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజుతో పాటు మరో 20 మంది కార్యవర్గసభ్యులను నియమిస్తూ రాష్ట్ర కమిటీ ద్వారా నియామక పత్రాన్ని ఎపిజేఏసీ అమరావతి తిరుపతి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చేతుల మీదుగా నూతన కమిటీకి అందజేశారు.

శ్రీవారికి సీఎం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించాలి: జనసేన



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):ప్రతి ఏటా తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగా ఉన్నవారు పట్టు వస్త్రాలను సమర్పిస్తారని, వైసీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నడూ సతీసమేతంగా శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించలేదని, ఇప్పుడైనా సీఎం దంపతులు ఇద్దరు తిరుమల శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించాలని కిరణ్ రాయల్ కోరారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిరణ్ రాయల్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలను తెలుగుతనం ఉట్టిపడే విధంగా విజయవాడలో సెట్టింగులు వేయించి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి సంబరాల విశిష్టతను తెలియజేసిన ముఖ్యమంత్రి తిరుమల బ్రహ్మోత్సవాలలో దంపతులు శ్రీవారికి పట్టు వస్త్రాలు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి వస్తున్నారని ముందస్తుగా తమను గృహ నిర్బంధం చేసి వినాయక చవితి పండుగను చేసుకోనివ్వకుండా అడ్డంకులు సృష్టించవద్దని పోలీసు శాఖనుకోరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రాజారెడ్డి , బత్తిన మధుబాబు, రాజేష్ ఆచారి, రమేష్ నాయుడు, గుట్టా నాగరాజు, వంశీ, వినోద్, పార్థు, కిషోర్, టిడిపి కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, కరాటే చంద్ర, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజాశక్తి - ఓజిలి: పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయం సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా నిర్వ హించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన సుమారు 200 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను, కంటి అద్దాలను పంపిణీ చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ చాగణం గౌరిశంకర్, సీఈ వో సీతారామ్ నాయుడు మాట్లా డుతూ అనుభ వం కలిగిన స్పెష లిస్ట్ వైద్యులు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇచ్చామని తెలిపారు. 23 మంది రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఏవో కృష్ణ గల్లా , అరవింద్ నేత్రాలయ సిబ్బంది గౌరీ శంకర్ వైద్య అధికారులు పాల్గొన్నారు.

20, 21న వాలీబాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి -కోట : వినాయక చవితి ఉత్సవాలను పురస్క రించుకొని కోట మండలం గూడలిలో గూడలి వేమారెడ్డి, షనీల్ కుమార్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఈనెల 20,21 తేదీలలో బుధవారం,గురువారం వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తామని ఆములూరు నాగార్జున్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, ఓజిలి మండలాల వాలీబాల్ క్రీడాకారులు తమ ఆధార్ కార్డుతో ఈ టోర్నమెంట్లో పాల్గొన వచ్చున్నారు. ఈ ఐదు మండలాలలోని వాలీబాల్ క్రీడాకారు లందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని టోర్నమెంటులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తమ ఆధార్ కార్డులతో టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి 15 వేలు, రెండవ బహుమతి 7వేలు రూపాయలు ఇస్తామని తెలిపారు. ఎంట్రీలను సోమవారం, మంగళవారం సాయంత్రం లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎంట్రీ ఫీజ్ లేదని, 8179158665, 9848769064, 9183408017 71 నెంబర్లను సంప్రదించాలన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే



ప్రజాశక్తి - పిచ్చాటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో గ్రామంలోనే అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా నాంది పలికారని, ఇంకా ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే వారి సమస్య పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూ లం పేర్కొన్నారు. ఆదివారం సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూ రు మండల కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంను స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందు గంగమ్మ గుంట వద్ద గంగమ్మ కు ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమం మొద లుపెట్టారు. ఎమ్మెల్యేకు ప్రతి గడపలో ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల నడుమ ఎమ్మెల్యే గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షే మ పథకాలను వివరిస్తూ అవి సకా లంలో అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. సంక్షేమం బుక్లెట్ లు పంపిణీ చేశారు. స్థానిక సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అనంతరం స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లా డారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విష్ణు ప్రియ, ఎంపీడీవో శ్రీనివాసులు, తహశీల్దారు మధుసూదన్ రావు, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయుడు, మార్కెటింగ్ నెంబర్ నలిని, సచివాలయం కన్వీనర్ తొప్పయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, చాలపతి రాజు, మోహన్, పాల పద్మనాభం, కిరణ్, చంద్ర మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు వైసీపీ శ్రేణులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాలు పంపిణీ



ప్రజాశక్తి -తిరుచానూరు: పర్యావరణ హితం కోసం ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేపడుతున్న సేవాతత్వం ఆదర్శనీయమని తిరుపతి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తిరుచానూరు మార్కెట్ యార్డ్ లో 1 లక్షా 15 వేల మట్టి వినాయక విగ్రహాలు పంపిణీని కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. పూజా విధానం కు సంబంధించిన కరపత్రాలను కమిటీ సభ్యులు ప్రజలకు అందించారు. పర్యా వరణ పరిరక్షణకు ఎమ్మెల్యే చెవిరెడ్డి చేపడుతున్న ప్రక్రియ నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాక్షించారు.

నిమజ్జనానికి రూ.25 లక్షలు కేటాయింపు

హైదరాబాద్, ముంబై తరహాలో వినాయక చవితి వేడుకలు తిరుపతి వేదికగా సాగుతున్నాయని తిరుపతి వినాయక నిమజ్జన కమిటీ పేర్కొంది. ఈ క్రమంలో రాజకీయాలకు అతీ తం గా కమిటీ ఏర్పాటై సేవ చేస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ క్రమంలో తుడా ఛైర్మన్ గా తొలిసారి బాధ్యతలు చేపట్టిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వినాయక నిమజ్జన కమిటీకి 25 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు పాలకమండలి లో తీర్మానం చేయడం శుభపరిణామం అన్నారు. తాను తిరుపతి వినాయక నిమజ్జన కమిటీకి సంపూర్ణ సహకారం అందజేస్తా మని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నిమజ్జన కమిటీ సభ్యులు మోహిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

మాజీ సర్పంచ్ కర్మక్రియల్లో మంత్రి సోదరులు




ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండల ఎస్బి ఆర్ పురం గ్రామ మాజీ సర్పంచ్ గుంట మడుగు సుదర్శన్ వర్మ రాజు ఇటీవల మృతి చెందారు. ఆదివారం నిర్వహించిన వర్మరాజు అంత్యక్రియల్లో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాలు, యువజన క్రీడా శాఖ మంత్రి ఆర్కె రోజా సోదరులు వై రాం ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వారు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో వడమాల పేట వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోన్ చేస్తే వెంటనే పలుకుతా: వెందోటి

ప్రజాశక్తి - బాలాయపల్లి :తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సహకారంతో 'మీకు అందుబాటులో ఉంటాను... మీ సమస్యపై ఫోన్ చేస్తే వెనువెంటనే సైనికుడిలా పనిచేస్తాను...'అని బాలా య పల్లి మండల వైసిపి అధ్యక్షుడు వెందోటి కార్తిక్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బాలాయపల్లిలో విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిం చేందుకు తాము ముందుంటామన్నారు. సమస్యలపై ఫోన్ చేస్తే ఆ సమస్యను వెంటనే పరిష్కారమార్గం చేపడతామన్నారు. బాలాయపల్లి మండల ప్రజలకు వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షుడు పల్లంటి రాంబాబు నాయుడు, వైసిపి నాయ కుడు, ఎన్బికెఆర్ కళాశాల అధ్యాపకుడు వెందోటి హరికృష్ణ రెడ్డి, వైసిపి నాయకుడు గుర్రం రామ్మూర్తి యాదవ్ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ మృతికి కలెక్టర్, డ్వామా పీడీ సంతాపం



ప్రజాశక్తి -ఏర్పేడు: మండలం లోనిగ్రామీణ ఉపాధి హామీలో మోదుగులపాళ్యం పంచాయతీ ఫీల్డ్ అసి స్టెంటుగా సేవలం దిస్తున్న శ్రీ కురుం గురవయ్య అనా రోగ్యం తో మృతి చెందారు. వారి మృతికి కలెక్టర్ కే వెంకటరమణ, పుత్తూరు క్లస్టర్ ప్రాజెక్టు డైరెక్టర్ సివి శ్రీనివాస్ ప్రసాద్ సంతాపం తెలిపారు. ఉపాధి హామీ కూలీలు, అధికారులు, నాయ కులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచా లకులు, తోటి ఫీల్డ్ అసిస్టెంటు సంతాపం తెలిపారు.

షాకీరాలీకి సుధీర్ పరామర్శ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : టీడీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి షాకీరాలీని ఆదివారం ఆ పార్టీ శ్రీకాళహస్తి నియో జకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించారు. షాకీరాలీ ఇటీవల గుండె పోటుకు గురైన సంగతి తెలిసిందే. తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆరోగ్యం కుదుట పడటంతో షాకీరాలీ రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తి పట్టణంలోని ఆయన స్వగృహానికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నేరుగా షాకీరాలీ ఇంటికి వెళ్లారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసు కున్నారు. షాకీరాలీ త్వరగా కోలుకోవాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా కోరుకున్నారు.

ప్రెస్క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా కామేష్, చంద్ర

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. ప్రెస్క్లబ్ అధ్యక్షులుగా ఏ.కామేష్ (ప్రజాశక్తి), ప్రధాన కార్యదర్శిగా బి.చంద్రశేఖం (సుమన్ టీవీ) ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. గౌరవాధ్యక్షుడిగా వీసీ వెంకటయ్య (వాస్తవపదం), ఉపాధ్యక్షులుగా వై.కోటేశ్వరబాబు (విశాలాంధ్ర), మునికృష్ణారెడ్డి (సిటీకేబుల్), సంయుక్త కార్యదర్శులుగా మెహర్ (వార్త), టీసీ బత్తెయ్య (ఆంధ్రప్రభ), కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.రవిరెడ్డి (మనం), కోశాధికారిగా కే.మునిమోహన్ (సాక్షి), పీఆర్వోగా యాసిన్ (యువదర్శిని), ఏపీఆర్వోగా బాలాజీ (వీ6), న్యాయ సలహాదారుగా కేసీ అంకయ్య (సూర్యభెల్), ప్రెస్క్లబ్ ఇన్ఛార్జిగా చాన్బేగం (జనంకోసం), గౌరవ సలహాదారుగా బొమ్మినేటి హరిబాబు యాదవ్ (ఆంధ్రప్రభ), కార్యనిర్వాహక సభ్యులుగా కే.చంద్రశేఖర్, ఈశ్వరయ్య నియమితులయ్యారు. పాత్రికేయుల సంక్షేమంతో పాటు సమాజహితం కోరి ఈ ప్రెస్క్లబ్ పనిచేస్తుందని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తెలిపింది. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎంవి.రమణ, వి.శ్రీరాములు, ఈశ్వరయ్య, వి.రవి, సి.వెంకటేష్, సుబ్బారావు, టి.రామచంద్ర, రమేష్, హరీష్, రఫీ పాల్గొన్నారు.




కారు మోటార్ సైకిల్ ఢీ

ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కారు, మోటారు సైకిలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడిన సంఘటన పుత్తూరు మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పట్టణంలోని స్థానిక బైపాస్ రోడ్డు లో కారు మోటార్ సైకిల్ ఢీకొని ఒకరు మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు... నాగలాపురం మండలం, జానికాపురం గ్రామం చెందిన విజయ గోపాల్ (47) అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి అతని స్నేహితుడు వజ్ర వేలు (35) ఇద్దరూ మోటార్ సైకిల్ పై వారి గ్రామం నుంచి తిరుపతికి శుభకార్యానికి వెళుతున్న సమయంలో పుత్తూరు బైపాస్ విజయ్ బాబు హోటల్ సమీపంలో, కారు వెనుక వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో విజయ్ గోపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతను తిరుపతిలో న్యాయవాదిగా పనిచేస్తున్నాడు. మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్ తరలించారు. విజయగోపాల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.



ఇంటింటికి మట్టి వినాయకులు పంపిణీ

ప్రజాశక్తి,- చిన్నగొట్టిగల్లు:వినాయక చవితిని పురష్కరించుకొని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గం మొత్తానికి పంపిణీకి ఒక లక్షాయాభైవేల మట్టి విగ్రహాలు తయారు చేయించారు. అందులో భాగంగా ఏడు పెద్ద విగ్రహా లు, మిగిలినవి చిన్నవిగ్రహాలు మండలానికి చేరుకోగా వాటిని ఎంపిపి బాలం యుగంధర్ రెడ్డి ఇంటింటికి పంపిణీ చేసేందుకు ఆయాగ్రామాల పెద్దలకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రతిఇంట ఆనందంగా జరుపుకోవాలని మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపానన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కొండారెడ్డి, జట్పీటీసి స్వరూప,సర్పంచ్ లు మనోహర్,శంఖర్ రెడ్డి, నాయకులు దేవప్రసాద్ లోకనాధరెడ్డి, భాస్కర్ రెడ్డి, రాయుడు, పాళెం నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఏర్పేడు : యువ సమాజ నిర్మాణ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతిని ధులైన ఫౌండర్ డాక్టర్ గానుగపెంట రమేష్ , సంస్థ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లక్కాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పర్యావరణ రక్షణకు 570 కి పైగా మట్టి వినాయక విగ్రహాలను ఆ సంస్థ సభ్యులచే ఏర్పేడు మండలంలోని ఏర్పేడు, నాగంపల్లి, ఆము దూరు, మేర్లపాక, అంజిమేడు, రాజుల పాలెం, గోపాలపురం, పాత వీరాపురం గ్రామాల ప్రజలందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సంస్థ సభ్యులు రాజేంద్ర, పవన్, శివ, రాజేష్, లోకేష్, సురేంద్ర, గిరి, చిరంజీవి, పి శివ, మోహిత్, తిరుమల, ధన ఇతర సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వినాయక చవితి సంద ర్భంగా ప్రతి ఇంట్లో మట్టి వినాయక ప్రతిమలనే ఉంచి పూజించాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ నరేంద్రబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఏపీ కాలుష్య నియంత్రణ మండలి నూతన భవన సముదాయ ప్రాంగణంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రబాబు మాట్లాడుతూ ప్లాస్టపరిస్, ఇతర రసాయనాలతో తయారు చేసే వినాయక విగ్రహాలను పూజించి నీటిలో కలపడం వలన కాలుష్యం ఏర్పడుతుందని, ఇది జీవ మనుగడకు ప్రమాదం తలపెడుతుందన్నారు. పర్యావరణ హితం కోసం ప్రజలు మేధావులు మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వియు పర్యావరణ శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ దామోదరం, ఏపీఎస్ఎస్సి బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్టు సుధాకర్, సహాయ ఇంజనీర్ మదన్ మోహన్ రెడ్డి, సిబ్బంది కుమార్, అశోక్ పాల్గొన్నారు.

పాము కాటు తో ఇటుకల బట్టి కూలీ మృతి



ప్రజాశక్తి -కోట : కోట గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం ఉద యం పాము కాటుకు గురైన ఒక యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రిలోని మార్చురీ గదిలో ఉంచారు. ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఓజిలి మండలం ఆచార్య పార్లపల్లి గ్రామానికి చెందిన తడపల రవి (45) కోట మండల పరిధిలోని తిమ్మనాయుడు పాళెం గ్రామ సమీపంలో ఓ ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్నాడు. అతనికి వివాహమైంది, భార్య సుబ్బమ్మ, నలుగురు పిల్లలు ఉన్నారు. వారిలో ముగ్గురు కుమార్తె లు మమత , హారిక ,హేమలత, ఒక కుమారుడు సురేష్ ఉన్నారు. అయితే సోమవారం ఉదయం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో రవి ని ఇటుక బట్టీల సమీ పంలో పాము కాటేసింది. అతడిని చికిత్స నిమిత్తం కోట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అత్యవసర చికిత్స నిమిత్తం అతడిని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం గూడూరులో అతను చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.